సెన్సార్ బోర్డు సభ్యుడిగా నాగభూషణంచారి

గోల్నాక, డిసెంబర్ 14 : సెన్సార్ బోర్డు సభ్యుడిగా అంబర్ పేట డివిజన్ కు చెందిన బీజేపీ నాయకుడు దాసోజు నాగభూషణంచారి నియమితులయ్యారు. శనివారం ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ నామినేటెడ్ పదివిలో నాగభూషణంచారి రెండేండ్ల పాటు కొనసాగనున్నారు.

సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి

మాట్లాడుతున్న సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, పాల్గొన్న బి.ఎస్. రాంబాబు తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 14: వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న సహకార బ్యాంకుల బలోపేతానికి ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. టీసీసీబీ ఈఏ అధ్యక్షుడు, ఏపీటీబీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్. రాంబాబు అధ్యక్షతన శనివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్యహాల్‌లో తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ.. సహకార బ్యాంకుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ అధ్యక్షుడు రవీందర్‌రావు, తపన్‌కుమార్ బోస్, కె.వి.ఎస్ రవికుమార్, రవీంద్రనాథ్, కొండూరు రవీందర్, ఎస్.బాలరాజ్, కె. జనార్దన్‌రావు, పి.నాగేందర్, తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ సభ్యులు పాల్గొన్నారు.

21న శాంతా-వసంతా ట్రస్టు పురస్కారాలు

తెలుగుయూనివర్సిటీ, డిసెంబర్ 14 : ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజకు డాక్టర్ కెఐ వరప్రసాద్ రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారాన్ని, మసను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మన్నం వెంకటరాయుడుకు కోడూరు వెంకట రమణారెడ్డి సాహితీసేవారత్న పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు శాంతా-వసంతా ట్రస్టు శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 21న సాయంత్రం 6 గంటలకు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో నిర్వహించే సభలో ఒక్కొక్కరికీ లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువతో సత్కరించనున్నట్లు ట్రస్టు తెలిపింది.

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

తులసీరాంనగర్ లంకలో సీసీరోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 14 : నియోజవకర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో రూ. 29 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు మరమ్మతు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దీంతో పాటు మంచినీటి, డ్రైనేజీ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దత్త పూజలు..

అంబర్‌పేట : శ్రీగురు దత్తజయంతిని అంబర్‌పేట నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నల్లకుంట డివిజన్ బాయమ్మగల్లీలో ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ సాయిమోహన్ ఆధ్వర్యంలో దత్తజయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ వై.అమృత అతిథులుగా హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్న హారతి ఇచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. అదే విధంగా బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో కూడా జీవీఎస్ఎస్‌గిరి ఆధ్వర్యంలో దత్తజయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి కెంచె మహేశ్ పాల్గొన్నారు.

దత్త జయంతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు

హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన

హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఏఎస్సై అనిల్‌గౌడ్, సిబ్బంది

కాచిగూడ, డిసెంబర్ 14: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ అన్నారు. శనివారం బర్కత్‌పుర చమాన్‌లో స్పెషల్ డ్రవ్ నిర్వహించి హెల్మెట్ వాడకం, రాంగ్‌రూట్‌లో వెల్లడంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హెల్మెట్ వాడకపోతే జరిగే పరిణామాలు, వాడటం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. వాహనదారులు తమ రక్షణ కోసం తప్పకుండా హెల్మెట్‌ను ఉపయోగించాలని సూచించారు. యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్‌లో వెల్లడంతో రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై ఎం.అనిల్‌గౌడ్, సిబ్బంది నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, నగేశ్, గంగరాజు పాల్గొన్నారు.

కోకాపేట్‌లో కురుమల ఆత్మ గౌరవ భవనం ప్రారంభం

- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి కి గదను బహూకరించిన కురుమ సంఘం ప్రతినిధులు బండ సూరి తదితరులు

సీఎం రేవంత్‌రెడ్డికి గదను బహూకరిస్తున్న కురుమ సంఘం ప్రతినిధులు బండ సూరి

అబిడ్స్, డిసెంబర్14 : కోకాపేట్‌లో కురుమల కోసం నిర్మించిన ఆత్మ గౌరవ భవనాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు బండ సురేశ్(సూరి) గదను బహూకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కర్ణాటక మాజీ మంత్రి హెచ్ఎం. రేవన్న, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూంకుంట అరుణ్ కుమార్, శివ్ కుమార్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



హెచ్ఆర్ అండ్ టీపీఓ.. సదస్సులో పాల్గొన్న అనుపమరాజన్

కాచిగూడ, డిసెంబర్ 14: విద్యార్థులు కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్యాక్‌సెట్ వైస్‌ప్రెసిడెంట్ అనుపమరాజన్ అన్నారు. తెలంగాణ ట్రైనింగ్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఆర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సౌజన్యంతో శనివారం నారాయణగూడ రెడ్డి మహిళా కళాశాలలో శనివారం 'హెచ్ఆర్ అండ్ టీపీఓ కాన్‌క్లేవ్ సమవేతై' సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అనుపమ రాజన్ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే అద్భుత విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగినప్పుడు విద్యకు తగిన గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అమిత్‌సహా, రవిచంద్ర, వేదాంతం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

గోషామహల్‌లోని పలు ప్రాంతాలలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్‌ను సన్మానించిన నిర్వాహకులు.

– అబిడ్స్, డిసెంబర్14

కట్టమైసమ్మ ఆలయం నిర్మాణానికి సహకరిస్తాం



కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను సన్మానిస్తున్న లంగర్‌హౌస్ బుజిలిమహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ బోగి పరమేశ్, బస్తీ నాయకులు రవియాదవ్, కృష్ణాయాదవ్

మెహిదీపట్నం, డిసెంబర్ 14: ప్రజలకు అభివృద్ధిని అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని, లంగర్‌హౌస్ కట్టమైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శనివారం లంగర్‌హౌస్ బస్తీ సంక్షేమ సంఘం నాయకులు, బుజిలి మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ బోగి పరమేశ్‌కుమార్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి కట్ట మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవియాదవ్, ఎంఐఎం నాయకులు వజీఉజ్జమాసిద్ధికీ, మాతంగి రమేశ్, బస్తీ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణయాదవ్, జ్ఞానేశ్వర్, కిరణ్‌కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ దవాఖానలో అన్నదానం

శనివారం రెడ్‌హిల్స్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో పేద రోగి సహాయకులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ విచ్చేసి పౌష్టి కాహారాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్య క్షుడు కేఆర్ రాజ్ కుమార్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బి. శంకర్, హైదరాబాద్ జిల్లా శాఖ సభ్యులు వైదిక్ శస్త్ర,ముఖీం ఖురేషి, నాల్గవ తరగతి కేంద్ర సంఘం సభ్యులు ఖాదర్ బిన్ హసన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సభ్యులు కృష్ణ, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ సభ్యులు అష్టల్ ఫయాజ్, క్యాన్సర్ దవాఖాన యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, డిసెంబర్ 14

కామన్ డైట్ ప్లాన్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవం సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్‌తో కలిసి జాంబాగ్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ బాయ్స్‌హాస్టల్ కార్యక్రమంలో పాల్గొన్న జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ తదితరులు.

– అబిడ్స్, డిసెంబర్14

సకల కళా వైభవం..

కళాకారులతో దామోదర్‌గుప్తా, డా.మామిడి హరికృష్ణ, నిర్వాహకురాలు లలితారావు

రవీంద్రభారతి, డిసెంబర్ 14 : భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివార రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో సకల కళావైభవం సాంస్కృతిక నృత్య రూపకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ విచ్చేసి సకల కలా వైభవం కార్యక్రమాన్ని ప్రారంభించి, పలువురి కళాకారులకు మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. లలిత కళలు మన పూర్వీకులు ప్రసాదించిన ప్రాచీన సాంప్రదాయ నృత్యాలన్నారు. ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ లయన్ కేవీ రమణారావు, లిలతారావు ఎంతో మంది కళాకారులను తయారు చేసి భావి తరాలకు అందించడం అభినందనీయమని అన్నారు. సభకు ముందు పలువురి కళాకారులతో కూచిపూడి, భరత నాట్యం, పేరణి, జానపద నృత్యాలను ప్రదర్శించి వీక్షకులను, తల్లిదండ్రులను అలరించారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువులు సరిత, లలిత పద్మిని, రోషిణి, ఇందిర రాణి, నాగేశ్వర రావు, ఎస్ఎస్ రాజు, వరలక్ష్మి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

మెహిదీపట్నం, డిసెంబర్ 14 : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆర్థిక సహాయం అందుతుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం నాంపల్లి నియోజకవర్గంలో 42 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడండి

గోషామహల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సుల్తాన్ బజార్, అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లకు వినతిపత్రం సమర్పించిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్.

– అబిడ్స్, డిసెంబర్14

కలుషిత నీటిపై ఫిర్యాదు

చుడిబజార్ ప్రాంతంలో కలుషిత మంచినీరు సరఫరా కాకుండా చూడాలని కోరుతూ జలమండలి జీఎం జాన్ ఫరీఫ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బేగంబజార్ బీఆర్ఎస్ నాయకులు కె. ప్రదీప్‌రాజ్, టంపు బాయ్, డి. కార్తిక్ తదితరులు.

– అబిడ్స్, డిసెంబర్14

రైలు ఎక్కుతుండగా జారిపడి వ్యక్తి మృతి

కాచిగూడ,డిసెంబర్ 14: రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ ప్రాంతానికి చెందిన కె.శ్రీనివాస్(53) ప్రైవేటు ఉద్యోగి. శుక్రవారం రాత్రి ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడంతో తలకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జిందాతిలిస్మాత్‌నగర్‌లో అక్రమ లే ఔట్

- అనుమతులు లేకుండా.. ప్లాటింగ్
- 78 గజాల నుంచి 184 గజాల వరకు విక్రయం
- పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు

ప్లాట్లు చేసి అమ్మకానికి పెట్టిన స్థలం

అంబర్‌పేట, డిసెంబర్ 14 : ఒక వెంచర్‌లో ప్లాటింగ్ చేయాలంటే అన్నీ అనుమతులు ఉండాలి. భవిష్యత్తులో ఆ వెంచర్‌లో ఇండ్లు కట్టుకొని నివసించే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలి. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించేలా వెంచర్‌లో పొందుపరుస్తూ ప్లాటింగ్ చేయాలి. ప్రభుత్వ నిబంధనలు సక్రమంగా అమలు చేయాలి. అన్ని అనుమతులు పొందిన తర్వాతనే ప్లాటింగ్ చేయాల్సి ఉంటుంది. లేదంటే కొనుగోలుదారులను మోసం చేసినట్లే. కానీ ఇవన్నీ లేకుండా గోల్నాకలోని జిందాతిలిస్మాత్ నగర్ సమీపంలో అశోక్‌నగర్‌లో బీడ్ ఫ్యాక్టరీ యజమాని ఒకరు ఇక్కడ ఉన్న షెడ్లను తొలగించి ఆ స్థలంలో అక్రమ లే ఔట్ చేసి ప్లాట్లు విక్రయించడానికి సిద్ధమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టంవచ్చినట్లు లేఔట్ చేసి అమ్మకానికి ఉంచారు. ఇండ్ల మధ్యలో జీహెచ్ఎంసీ, రెవెన్యూ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్లాటింగ్ చేసి అమ్మడానికి ప్లాన్ చేశారు. ఇప్పటికే సంబంధిత స్థలం యజమాని ప్లాట్ల వ్యాపారం చేసే వారితో ఇదే స్థలంలో ఒక సిట్టింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్లాట్లు అమ్మించి ఇవ్వాలని సదరు వ్యాపారులకు చెప్పినట్లు సమాచారం. అయితే అనుమతి లేని లేఔట్లలో ప్లాటింగ్ చేసి విక్రయిస్తుంటే సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు ఏమి చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ప్లాటింగ్ చేస్తే భవిష్యతులో ఇండ్లు కట్టుకుంటే రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ కల్పించడానికి ఇబ్బందులు తలెత్తుతాయని వాపోతున్నారు. ఇంతకు ముందు ఇక్కడి అశోక్‌నగర్‌లో కూడా అక్రమ వెంచర్లు చేసి ప్లాటింగ్ చేస్తే కూడా అధికారులు ఏమీ చేయలేకపోయారని, ఇప్పుడు ఈ వెంచర్‌ను కూడా చూసీచూడనట్లు వదిలేస్తారా? అని అంటున్నారు. కొనే వారు కూడా అన్ని రకాలుగా వెంచర్‌కు అనుమతి ఉందా? లేదా? అని చూసుకొని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. అక్రమ లేఔట్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని, ఇది అధికారులకు తెలిసి జరుగుతుందా? తెలియక జరుగుతుందా? అని అంటున్నారు. జీహెచ్ఎంసీ అదికారులు ఈ లేఔట్ పై తగిన చర్యలు తీసుకొని ప్రజలు మోసపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

అక్రమ లేఅవుట్

చిరుధాన్యాల వంటలు పరిశీలన

గోల్నాక డివిజన్ గంగానగర్‌లో ఒంటరి మహిళలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాలతో చేసిన పలు వంటలను శనివారం కార్పొరేటర్ దూసరి లావణ్య పరిశీలించారు. అనంతరం శిక్షణ తీసుకున్న పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

– గోల్నాక, డిసెంబర్ 14

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ బిలాల్ మసీదులైన్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులకు సూచించారు.

– గోల్నాక, డిసెంబర్ 14

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లకై దేశ వ్యాప్త ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్.జైబాబు

రవీంద్రభారతి, డిసెంబర్ 14: ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ల చట్టం కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామని సోషలిస్ట్ కూటమి జాతీయ చైర్మన్ ఎల్. జైబాబు అన్నారు. బషీర్‌బాగ్‌లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జై బాబు మాట్లాడుతూ.. 1991 గ్లోబలైజేషన్ ఆర్థిక స్కంస్కరణల అమలు మూలంగా ప్రభుత్వ రంగం తగ్గిపోయి 90 శాతం ప్రైవేట్ రంగం పెరిగిందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని అయన అన్నారు. 10 శాతం కూడా లేని ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ సరిగ్గా అమలు జరగనందున ఇక్కడ అన్యాయమే జరిగిందని అన్నారు. 1981 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలు 2 లక్షల ఉద్యోగాలు కోల్పోయారని, 2024 జనాభా ప్రకారం ప్రవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. భవిష్యత్‌లో ప్రైవేట్ రంగాలలోనే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇప్పటికైనా ప్రవేట్ రంగాలో రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని బ్యాలన్స్ చేసి చట్టం అందించాలని, దీని అన్ని రాజకీయ పార్టీలతో పార్లమెంట్‌లో చర్చ పెట్టాలన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలల హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో మైనార్టీ రెసిడెన్సియల్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన డైట్ కార్యక్రమాన్ని ఆగాపురాలో ఉన్న ఆసిఫ్‌నగర్ బాయ్స్-1 హాస్టల్‌లో ఎమ్మెల్యే ప్రారంభించారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 14

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 297 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
R.Umapathi and Others ...OPPONENTS
NOTICE
1. R.Umapathi S/o R. Narsimulu , Aged: 44 years, Occ:School Asst, O/o Govt.High School at Kulsumpura (V&M), Hydrabad (D). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232